విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకుల రౌండ్ టేబుల్ సమావేశ దృశ్య మాలిక

నాడు-నేడు తో మారిన పాఠశాలల రూపురేఖలు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కావలి : ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నాడు-నేడు పథకంతో పాఠశాలల రూపు రేఖలు మారాయని స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని పాతవూరు మునిసిపల్ స్కూల్ లో జరిగిన జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నియోజక వర్గంలో ప్రభుత్వ స్కూల్స్, కాలేజీ లలో పది, ఇంటర్ లో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు, మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాడు-నేడు పథకం తో కార్పొరేట్ స్కూల్స్ స్థాయికి ప్రభుత్వ స్కూల్స్ ను తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ప్రభుత్వ స్కూల్స్ లో పూర్తి స్థాయి మౌలిక వసతులు కల్పించామన్నారు. విద్య కోసం దేశంలో ఏ ముఖ్యమంత్రి అమలు చేయనన్ని పథకాలు జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్నార ని తెలిపారు. జగనన్న గోరుముద్ద, అమ్మ వడి, జగనన్న విద్యాదీవెన, జగనన్న వసతి దీవెన విద్యార్థుల చదువులకు భరోసా కల్పిస్తు న్నాయని తెలిపారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో హరిప్రసాద్, మునిసిపల్ కమిషనర్ కిరణ్, ఎంఈవో శ్రీధర్, ఎఎంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్, ఉపాధ్యాయులు, వైసిపి నాయకులు కేతిరెడ్డి శివ కుమార్ రెడ్డి, జనిగర్ల మహేంద్ర, కనపర్తి రాజశేఖ ర్, విద్యార్థులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆదాయం రూ.9,13,925

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండలంలోని మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామిదేవ స్థానం ను దర్శించుకునేందుకు రాష్ట్రం నలు మూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి తమ మొక్కులు తీర్చుకున్నారు.

దేవస్థానం అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. శనివారం భక్తుల ద్వారా వివిధ రూపాలలో దేవ స్థానంకు 9,13,925 రూపాయల ఆదాయం వచ్చి నట్లు ఆలయ కార్య నిర్వహణాధికారి కె.బి శ్రీనివాసరావు తెలిపారు. అష్టోత్రం ద్వారా రూ 5,600 రూపాయలు, కుంకుమార్చన ద్వారా 25,040రూ, తలనీలాల ద్వారా రూ 57,800 రూ, వాహన పూజలద్వారా 5,220రూ, ప్రత్యేక దర్శనం ద్వారా 2,80,700 రూపాయలు ఆదాయం వచ్చింది. స్థల పురాణం ద్వారా 720రూ, రూము అద్దెలు ద్వారా 28,460 రూపాయలు, కవర్లు ద్వారా 7,200 రూపాయలు, లడ్డూ ప్రసాదం ద్వారా 2,17,905 రూపాయలు ,అన్న ప్రసాదాల ద్వారా 2,85,280 రూపాయలు మొత్తం 9,13, 925 రూపా యలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వా హణాధికారి కె. బి శ్రీనివాసరావు తెలిపారు.

జగనన్న సురక్ష పై శిక్షణ

విశాలాంధ్ర- ఉదయగిరి: స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలోని శ్రీ శక్తి భవనంలో జగనన్న సురక్ష కార్యక్రమం పై పంచాయతీ సెక్రెటరీ కంప్యూటర్ డేటా ఆపరేటర్స్ వెల్ఫేర్ అసిస్టెంట్లకు శనివారం శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి ఐజాక్ ప్రవీణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందుతున్నాయా? లేదా అనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నా రు. ఈనెల 23 నుంచి జూలై 23 వరకు నిర్ణయించిన తేదీలలో ఎంపీడీవో తహశీల్దార్ బృందాలు ప్రతి సచివాలయాన్ని సందర్శిస్తారని తెలిపారు. గ్రామ వాలంటీర్లకు ముందుగా సమాచారం ఇచ్చి వారితో కలిసి ఒక్కొక్క గృహానికి సంబంధించిన సర్టిఫికెట్లు అర్హతను బట్టి సంక్షేమ పథకాలు సవరణలు భూ సమస్యలు వాటికి సంబంధించిన దస్తావేజులు సేకరించి ఆయా సచివాలయాల కంప్యూటర్ డేటా ఆపరేటర్ కు ఇచ్చి రసీదు పొందాలని వాలంటీర్లకు సూచించారు. మండల టీముల పర్యటన రోజున సర్టిఫికెట్లు అందిస్తామని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి మల్లికార్జున్, పంచాయతీ సెక్రెటరీలు, కంప్యూటర్ డేటా ఆపరేటర్స్, వెల్ఫేర్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

బిల కూటక్షేత్రం హుండీ లెక్కింపు

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగోలు మండలం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి బిలకూట క్షేత్రంలో శనివారం స్వామి అమ్మవార్ల హుండీ లెక్కింపు కార్యక్రమం దేవస్థానం పరిశీలకుడు చైతన్య ఆధ్వర్యంలో నిర్వహించారు. లెక్కింపు అనంతరం దేవస్థానానికి రూ.1974064 రాబడి లభించినట్లు దేవస్థానం ముఖ్య కార్య నిర్వహ ణాధికారి అరవ రాధాకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు ఒట్టూరుమాల్యాద్రి అరవ తులసీరామ్, కొరిసిపాటి ఓబుల్ రెడ్డి విశ్రాంత బ్యాంకు ఉద్యోగులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

మీడియా పాయింట్ కు మోడీ వితరణ



విశాలాంధ్ర- ఉదయగిరి: స్థానిక ఉదయగిరి మీడియా పాయింట్ కు జడ్పీటీసి మోడీ రామాంజ నేయులు పది కుర్చీలు, కూలింగ్ వాటర్ క్యాన్ వితరణ ఇచ్చారు. మీడియా పాయింట్ కు అవసరమైన మౌలిక సదు పాయాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక మీడియా ప్రింట్ రిపోర్టర్లు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

24న విట్స్ లో అంతర్జాతీయ కాన్ఫరెన్స్

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని పిబిఆర్ విశ్వోదయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో జూన్ 24న రీసెంట్ అడ్వాన్సెస్ ఇన్ కమ్యూనికేషన్ అండ్ ఎలక్ట్రానిక్స్ అనే అంశం పై అంతర్జాతీయ కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. దత్తాత్రేయ శర్మ, కాన్ఫరెన్స్ కన్వీనర్ డాక్టర్ ఆర్.స్రవంతి, కో-కన్వీనర్స్ డాక్టర్ రాజీవ్, డాక్టర్ వెంకటేశన్ తెలిపారు. శనివారం కళాశాల లో కాన్ఫరెన్స్‌కు సంబంధించిన బ్రోచర్ ను వారు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచంలోని వివిధ దేశాల నుండి దాదాపు 100 కు పైగా పేపర్లు ఈ కాన్ఫరెన్స్ కు రావడం జరిగిందన్నారు. ఈ కాన్ఫరెన్స్ కు ముఖ్య అతిధిగా తిరుపతి ఐఐటీ నుండి డాక్టర్ విక్రమ్ కుమార్ విచ్చేస్తున్నారని, ముఖ్య వక్తగా వెల్లూరు విఐటి నుండి డాక్టర్ విజయేంద్ర బాబు విచ్చేస్తున్నారని తెలిపారు. అంతర్జాతీయ కాన్ఫరెన్స్ నిర్వహించడం తమకు చాలా ఆనందంగా ఉందని తెలిపారు.

యువగళంలో మాలేపాటి

విశాలాంధ్ర - కావలి : నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు వెంకటగిరి నియోజకవర్గంలోని కలు వాయి మండలం కొల్లూరు గ్రామ పంచా యతీలో 129వ రోజు కొనసాగుతున్న యువగళం పాదయాత్ర లో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తో కలిసి శనివారం పాల్గొన్నారు. ఆయనతో పాటు అడుగులు వేశాడు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి జెన్ని రమణయ్య పాల్గొన్నారు.



తూర్పు బోయమడుగుల లో పర్యటించిన కాకర్ల

విశాలాంధ్ర -వరికుంటపాడు: టిడిపి ఉదయగిరి నియోజకవర్గం యువ నాయకు లు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ మండలంలోని తూర్పు బోయ మడుగులలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ స్తులతో ఆయన మాట్లాడుతూ గ్రామా ల్లోని పరిస్థితులను ప్రజల జీవన విధానాన్ని వారిని అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తానని ఆయన తెలిపారు. రాష్ట్రానికి మంచి పరిపాలన అభివృద్ధి కావాలంటే నారాచంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావ లసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ప్రజలంతా తెలుగుదేశం పార్టీ వైపు మొగ్గు చెబుతున్నారని రాబో ఎన్నికల్లో టిడిపి విజయం తథ్యం అని అన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన గండే బోయిన నాగేష్ కు 5000 రూపాయల ఆర్థిక సహాయం, చిలకపాటి వెంకటేశ్వర్లుకు నాలుగు చక్రాల ఇస్త్రీ బండి 3000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. పేద ప్రజలకు అండగా నిలుస్తున్న కాకర్ల చారిటబుల్ ట్రస్టును గ్రామస్తులు అభినం దించి టిడిపి గెలుపుకు సహకరిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కాకర్ల సురేష్ అభిమా నులు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థినిగా అమూల్య

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మండల కేంద్రమైన కలిగిరి కస్తూర్బా బాలికల విద్యాలయం విద్యార్థి ని అమూల్య ఇటీవల జరిగిన పదవ తరగతి పరీక్ష ఫలితా లలో 574/600 అత్యధిక మార్కులతో ఫస్ట్ స్థానం సాధించడంతో శనివారం నెల్లూరు తిక్కన భవన ప్రాంగణంలో నిర్వహించిన జగనన్న ఆణిముత్యాలు అనే కార్యక్రమం లో ఆ విద్యార్థినికి కలెక్టర్ హరి నారాయణ, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, ఉపాధ్యాయుల యంఎల్‌సి పర్వత రెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి చేతుల మీదగా ప్రశంస పత్రం, యాభై వేల రూపాయలు చెక్కును అందించారు. ఈ కార్యక్రమం లో కె జిబివి ప్రిన్సిపాల్ సుప్రియ పాల్గొన్నారు.

ప్రత్యేక పుష్పాలంకరణలో మానసా దేవి

విశాలాంధ్ర- వరికుంటపాడు: భక్తుల పాలిట కొంగు బంగారంగా పిలువబడే చల్లా వంశస్థుల ఆరాధ్యదేవత మానసాదేవి బ్రహ్మో త్సవాలు రెండవ రోజు శనివారం ఉదయం నుంచి చండీ హోమం, మానసాదేవి, శ్రీసూక్త, సర్పసూక్త, నవగ్రహ హోమాలు, మహా నివేదన తీర్థప్రసాదాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ అర్చకులు ఆలయానికి వచ్చిన భక్తు లు లందరికీ గోత్రనామాలతో ప్రత్యేక పూజ లు నిర్వహించారు. దూర ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. మానసా దేవి అమ్మవారి దర్శనం ఎన్నో జన్మల సుకృతం అని అక్కడి భక్తుల నమ్మకం. భక్తులు నియ మ నిష్ఠలతో అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయం వద్దకు వచ్చిన భక్తులందరికీ భారీ అన్న దానం ఏర్పా టు చేశారు. సాయం త్రం అమ్మవారు గ్రామం లోని పురవీధు లలో భక్తులకు గ్రామోత్సవం ద్వారా దర్శనం కల్పించారు. ఆలయాన్ని పలురకాల విద్యుత్తు దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో చల్లా వంశస్థులు, గ్రామస్తులు, తదితరులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

అక్రమ గ్రావెల్ తరలింపు పై చర్యలు తీసుకోవాలి

- మండల, డివిజన్ అధికారులకు తెలిపినా చర్యలు లేవు - జేసీని కలిసిన మాలేపాటి

విశాలాంధ్ర - కావలి : అక్రమ గ్రావెల్ తరలింపు పై చర్యలు తీసుకోవాలని కావలి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు నెల్లూరు జాయింట్ కలెక్టర్ రోనంకి కూర్మనాథ్ కు విజ్ఞప్తి చేశారు. శనివారం జాయింట్ కలెక్టర్ ను కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన దృష్టికి కావలి అసెంబ్లీ నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమ గ్రావెల్ తరలింపు గురించి కూలంకుశంగా వివరించారు. దగదర్తి మండలంలోని చౌటపుత్తేడు, దామవరం, బోగోలు మండలంలోని తిప్ప పోలీస్ స్టేషన్ సమీపంలో, కావలి మండలంలోని రుద్రకోట చెరువు, కొండ, ప్రైవేట్ భూమి, కొత్తపల్లి చెరువు తదితర ప్రాంతాలలో ప్రభుత్వ నిభందనలకు విరుద్ధంగా పగలు, రాత్రి అనే తేడా లేకుండా అధికార పార్టీ నాయకుల అండదండలతో జె.సి.బి ల ద్వారా తవ్వి టిప్పర్లలో తరలించుట గత నాలుగు సంవత్సరాల నుండి విచ్చలవిడిగా జరుగుచున్నదని తెలిపారు. సదరు గ్రామాల పరిధిలోని రైతులు ఇళ్ళ దగ్గర మెరువ చేసుకొనుటకు గ్రావెల్ ట్రాక్టర్ల ద్వారా తోలుకునేందుకు కుదా రైతులను అనుమతించడం లేదన్నారు. రైతులను అయితే ట్రాక్టర్ లను ఆపి పోలీస్, ఇతర శాఖల వారు ఫైన్స్ విధిస్తున్నారన్నారు. రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. అదే రాజకీయ నాయకుల అండతో పై తెలిపిన ప్రాంతాలలో అక్రమ గ్రావెల్ తవ్వకాలకు, దూర ప్రాంతాలకు తరలింపునకు అనుమతిస్తున్నారన్నారు. ప్రభుత్వ అధికారుల తీరు సామాన్య ప్రజల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తూ అక్రమ గ్రావెల్ త్రవ్వకాలకు, తరలింపులకు యథేచ్ఛగా సహాయసహకారాలు అందిస్తున్నారన్నారు. ఇది ఎంత మాత్రం అనుమతించుటకు వీలు లేదని, సదరు గ్రావెల్ దోపిడీని ఎన్ని మార్లు స్వయంగా పరిశీలించి, పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించి పత్రికలలో ఫొటోల ద్వారా అక్రమ మైనింగ్ సమాజం దృష్టికి తీసుకొచ్చినప్పటికీ సంబంధిత రెవెన్యూ, మైనింగ్, పోలీస్ అధికారుల దృష్టికి తీసుకొచ్చినప్పటికి చర్యలు నామ మాత్రంగా కూడా లేవని పేర్కొన్నారు. ఈ రకంగా అధికారులు పట్టీపట్టనట్లుగా వ్యవహరించుట వలన సహజ వనరుల దోపిడీకి అడ్డూ అదుపు లేకుండా పోతున్నదని, అధికారులకు అక్రమ మైనింగ్ అరికట్టాల్సిన భాద్యత ఉన్నప్పటికీ అధికార పార్టీ నాయకులతో కుమ్మక్కై గ్రావెల్ దోపిడీకి సహకరిస్తున్నారని ఫిర్యాదు చేశారు. మండల స్థాయిలోని రెవెన్యూ అధికారులకు, డివిజన్ స్థాయిలో ఆర్డీవో ను స్వయంగా కలిసి దిన పత్రికలలో ప్రచురించబడిన పోటోలను, వ్యాసాలను చూపించి మాట్లాడినా ఎలాంటి చర్యలు లేవని, గ్రావెల్ అక్రమ మైనింగ్ ను అనుమతిస్తే సహజ వనరులకు, జీవజాలానికి, పర్యావరణానికి తీరని నష్టం జరుగు తుందన్నారు. సామాజిక బాధ్యతను దృష్టిలో ఉంచుకొని సంబంధిత వ్యక్తులపై, అధికారుల పై విచారణ జరిపి సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో అల్లూరు మండల టిడిపి ముఖ్య నాయకులు పలగాటి శ్రీనివాసుల రెడ్డి పాల్గొన్నారు.

నేటి నుండి రాపూరులో యువగళం పాదయాత్ర

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండలం లో శని వారం రాత్రి తేగచర్ల శివారు విడిది చేశారు. ఆదివారం రాపూరు మండలంలో పర్యటించనున్నారు. వెంకటగిరి అసెం బ్లీ నియోజకవర్గం (తిరుపతి, నెల్లూరు ఉమ్మడి జిల్లా) రాపూరు మండలం మధ్యాహ్నం 2గంటలకు తెగచర్ల క్యాంప్ సైట్లో రైతులతో సమావేశం, అనంతరం 4 గంటలకు తెగచర్ల క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభం సాయంత్రం 5 గంటలకు గరిమెనపెంట ఎస్టీ కాలనీ లో స్థానికులతో సమావేశం నిర్వహిస్తారు. 5.10 గంటలకు గరిమెనపెంటలో స్థాని కులతో సమావేశం. 6-10గంటలకు న్యూ రాంకూరులో స్థానికులతో సమావేశం, రాత్రి 7.10 గంటలకు రాంకూరు కాలనీలోఎస్సీ సామాజిక వర్గీయులతో సమావే శం, 7.55 గంటలకు గొనుపల్లిలో స్థానికులతో సమావే శం నిర్వహిస్తారు. 8.40 గంటలకు పెనుబర్తిలో స్థానికులతో మాటామంతీ, 9.10 గంటలకుపెనుబర్తి శివారు విడిది కేంద్రం లో బస చేస్తారు.

కాకర్ల ట్రస్ట్ అధినేతకు సాదర స్వాగతం

విశాలాంధ్ర- జలదంకి: కాకర్ల ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ కు కొత్తపాలెం గ్రామస్తులు సాదర స్వాగతం పలికారు. శనివారం కొత్తపాలెంలోని స్థానిక కోదండరామస్వామి ఆలయం వద్ద కాకర్ల ట్రస్టుకు చెందిన సంజీవని ఆరోగ్య రథం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాకర్ల సురేష్ ను గ్రామస్తులు సాదరంగా స్వాగతించారు. ప్రధాన గ్రామం తో పాటు తిరగబతిన వెంకటరత్నం కాలనీ ,ఎస్టీ కాలనీలలో కాకర్ల సురేష్ పర్యటించారు. కాకర్ల రాకతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. అడుగడుగునా కాకర్లను శాలువాలతో సత్కరించారు. అనారోగ్య సమస్యతో బాధపడుతున్న మందాటి మాలకొండయ్యను పరామర్శించి పదివేలు, కరెంట్ షాక్ కు గురై మరణించిన తలపల తిరుపతయ్య కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు పదివేలు, గడ్డివాములు దగ్ధమై న ఘటనలో బాధితులైన లోకి రెడ్డి మాల్యాద్రి రెడ్డి, మహేంద్ర రెడ్డిలకు ఒక్కొక్కరికి పదివేలవంతున కాకర్ల సురేష్ ఆర్థిక సాయం అంద జేశారు. ఉదయగిరి నియోజకవర్గంలో కాకర్ల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటైన అన్నా క్యాంటీన్ సేవలు శనివారానికి 50 రోజుకు చేరుకోగా,630 మంది తమ ఆకలిని తీర్చుకున్నారు. ట్రస్టు నిర్వహిస్తున్న చలివేంద్రాల లో పలువురు తమ దాహార్తిని తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపాలెం పంచాయతీ మాజీ సర్పంచ్ గుణపాటి వెంకటరమణారెడ్డి, వేములపాడు మాజీ సర్పంచ్ మద్దూరి శ్రీనివాసులురెడ్డి, గంటా అశోక్, మార్కండేయులు, గుణపాటి వెంకటేశ్వర్ రెడ్డి, ఆరవ వార్డు సభ్యులు జ్యోతి శ్రీనివాసులు, మూడో వార్డు సభ్యులు తలపల విజయమ్మ, బాబుల్ రెడ్డి, పరంధామిరెడ్డి, పరిమి శ్రీహరి నాయుడు, సోమవరప్పాడు గ్రామ కమిటీ అధ్యక్షులు మామిళ్ల మదన్ మోహన్ రావు, శ్రీహరి, కోట సుబ్బారెడ్డి, జయంతి శ్రీనివాసులు, బ్రాహ్మణక్రాక నాయకులు ఉమామహేశ్వర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

భక్తులమనోభావాలను భంగం కలిగించొద్దు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండలం లోని శ్రీమాలకొండ మాల్యాద్రి లక్ష్మీనర సింహస్వామి దేవస్థానంకు వచ్చు భక్తుల మనో భావాలకు భంగం కలిగించవద్దని కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి అన్నారు.శనివారం మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం సందర్శించి పూజలు నిర్వహించి ఆలయ పరిసరాలను నిశితంగా పరిశీలించారు. అన్నదాన కార్యక్రమాన్ని దగ్గర ఉండి పరిశీలించి పర్యవేక్షించారు. భోజనం నాణ్యతలో రాజీ పడవద్దని అధికారులకు సూచించారు. భక్తులను స్వామి అని పిలవాలని సిబ్బందికి తెలిపారు. అనంతరం ఆలయంలోని పరిసరాలను పరిశీలించి అధికారులకు పలుచూచనలు చేశారు. విషయం ఏమిటంటే ఎమ్మెల్యే గా కాకుండా సామాన్య భక్తుడిలా అన్నదానం కార్యక్రమంలో పాల్గొని సేవలందించారు. ఈ కార్యక్రమంలో ఆలయకార్యనిర్వాహణాధికారి కె బి శ్రీనివాసరావు, కందుకూరు డీఎస్పీ రామచంద్ర, గుడ్లూరు సీఐ సుబ్బారావు, స్థానిక ఎస్సై బి.బాలుమహేంద్ర నాయక్, నాయకులు పరిటాల వీరాస్వామి,అనుమోలు వెంకటేశ్వర్లు,నాగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, వసంతరావు,అనుమోలు వెంకటస్వామి, సర్పంచ్ లు దేగా వెంకటేశ్వర్లు, ఓబులు కొండయ్య ఆలయ సిబ్బంది శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, నారాయణ, రాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

యువనేత లోకేష్‌ను కలిసిన ముస్లింలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: వెంకట గిరి నియోజకవర్గం కుల్లూరు గ్రామానికి చెందిన ముస్లింలు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ము స్లిం లకు గత ప్రభుత్వం రంజాన్ తోఫా అందజేసేది, వైసిపి వచ్చాక రద్దు చేశారు. గతంలో పెళ్లికానుక కింద 50 వేలు ఇచ్చేవారు, ఈ ప్రభుత్వం వచ్చాక లక్ష చేస్తానని చెప్పి మోసగించారు.మా గ్రామ ముస్లింలు నమాజ్ చేసుకో వాలంటే 7కి.మీ వెళ్లాల్సి వస్తోంది, మసీదు నిర్మించాలి. కుల్లూరు గ్రామం లో శ్రీకృష్ణదేవరాయలు కాలంనాడు త వ్వించిన చెరువు చుట్టూ ముళ్ల పొదలతో నిండిపోయింది, శుభ్రపర చాలన్నారు. నారా లోకేష్ మాట్లాడుతూ ముస్లింల కోసం గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను రద్దుచేసిన ముస్లిం ద్రోహి జగన్ రెడ్డి అని, ముస్లిం మైనారిటీల ఆస్తులపై ఉన్న శ్రద్ధ వారి సంక్షేమంపై లేదని, ముస్లింల కోసం ఖర్చుచేయాల్సిన 5,400 కోట్ల సబ్ ప్లాన్ నిధులను వైసిపి ప్రభుత్వం దారి మళ్లించిందన్నారు. మసీదు ఆస్తుల పరిరక్షణ కోసం పోరా డిన ఇబ్రహీంను నర్సరావుపేటలో వైసిపి నేతలు దారుణంగా నరికి చంపా రన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే గత ప్రభుత్వంలో అమలుచేసిన రంజాన్, దుల్హన్, విదేశీ విద్య వంటి పథకాలను ఎటువంటి కొర్రీలు లేకుండా అమలుచేస్తుందని, కుల్లూరు లో మసీదు ఏర్పాటుకు చర్య లు తీసుకుంటామన్నారు.

కోడి పందేల స్థావరంపై పోలీసుల దాడి

విశాలాంధ్ర- ఉదయగిరి: మండల పరిధి లోని వడ్లమూడి పల్లి అటవీ ప్రాంతంలో కోడి పందేల స్థావరంపైశనివారం పోలీసులు దాడి చేశారు. రహస్య సమాచారం మేరకు స్థానిక సీఐ విగిరిబాబు ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఐదుగురు జూదరులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 8,600 రూపాయలు నగదును, ఒక పందెం పుంజును స్వాధీనం చేసుకోవడంతో పాటు 10ద్విచక్ర వాహనాలు, ఒక కారును సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ దాడులలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

-డీఈవో కు ఏబీవీపీ నాయకుల వినతి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: జిల్లాలో విద్యార్థు లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ, ఏబీవీపీ నాయకులు శనివారం డీఈవో గంగాభవానీకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నగర కార్యదర్శి యశ్వంత్ మాట్లాడుతూ నెల్లూరు నగరంలో ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం అక్రమంగా అధిక ఫీజులను వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అధిక ఫీజుల కారణంగా, ఫీజులను చెల్లించలేక విద్యా ర్థులు చదువులకు దూరం అవుతున్నారని అన్నారు. సుమారు వేల, లక్షల రూపా యలలో, ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాలు వసూలు చేస్తున్న, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ఎంతవరకు సబబుని ప్రశ్నించారు. ప్రైవేటు స్కూల్ లలో ఫీజుల వివరాలను నోటీసు బోర్డులో పెట్టాలా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఒకే పేరుతో అక్రమంగా నడుస్తున్న కార్పొరేట్ స్కూళ్లను నిషేధించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో డీఈవో ఆఫీసును ముట్టడి స్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందు, నెల్లూరు నగర సహాయ కార్యదర్శి నరసింహ, సాయి, కౌశిక్ పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి: టిఎన్ఎస్ఎఫ్

విశాలాంధ్ర -మనుబోలు: విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని టిఎన్ఎస్ఎఫ్ నాయకులు కోరారు. మండల కేంద్రమైన మనుబోలు టిడిపి కార్యాలయంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకులు శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు జడపల్లి సత్య, ప్రధాన కార్యదర్శి రేవూరి సుమంత్, నాయకులు మాట్లాడుతూ అమ్మ ఒడి పథకం ప్రతి ఇంట్లో అందరికీ ఇస్తానని చెప్పి కేవలం ఒక్కరికే ఇస్తున్నారని అది కూడా రూ.2వేలు కోతతో అందిస్తున్నారని విమర్శించారు. వసతి జీవన అందించకపోతే ఆందోళనకు సిద్ధమవు తావని టీఎన్ఎస్ఎఫ్ నాయకులు హెచ్చరించారు. నవరత్నాలు నవ మోసాలని విమర్శించారు. టిడిపి ప్రభుత్వంలో ఎన్నో లక్షల మందికి ఫీజు రీయింబర్సుమెంట్ అందించామని తెలిపారు. నాడు నేడు పేరుతో పాఠశాలలోనూ అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం పూర్తి స్థాయిలో విద్యార్థులను మోసం చేసిందని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా అమ్మఒడికి అడ్డంకులు, విద్యా దీవెన లబ్ధిదారులకు చెల్లించకుండా కడుపు కొట్టారన్నారు. వసతి దీవెన వంచన చేస్తూ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని విమర్శించారు. విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గ ఉపాధ్యక్షులు బ్రహ్మ తేజ, పొదలకూరు టీఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు కావుటూరు నారాయణ, తెలుగు యువత అధ్యక్షులు బోరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, టౌన్ తెలుగు యువత అధ్యక్షులు వేణుంభాక సునీల్, సందీప్, దశరథ్, సతీష్ పాల్గొన్నారు.

జగనన్న సురక్షను విజయవంతం చేయండి: డిడివో

విశాలాంధ్ర- బిట్రగుంట: జగనన్న సురక్షను విజయ వంతం చేయాలని డివిజనల్ అభివృద్ధి అధికారి కనకదుర్గ భవాని పేర్కొన్నారు. స్థానిక బోగోలు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగిన జగనన్న సుర క్ష సమావేశంలో డిడివో పాల్గొని పంచాయతీ కార్యదర్శు లకు, విలేజ్ రెవెన్యూ అధికారులకు, ఇతర సచివాలయ సిబ్బందికి పలు ఆదేశా లిచ్చారు. మండలంలో ఎంపీడీవో, తహశీల్దారు రెండు టీములుగా ఏర్పడి జూలై 1 నుంచి ప్రతి సచివాలయంను సందర్శించి అక్కడికక్కడే ప్రజలకు అవసరమైన కొన్ని సర్టిఫికెట్లు మంజూరు చేస్తారని తెలిపారు. ఎంపీడీవో వెంకట సుబ్బారావు మాట్లాడుతూ ఈ కార్యక్ర మానికి సంబంధించి ముందు ప్రతి వాలంటీరు వారికి కేటా యించిన 50 కుటుంబాలలో సర్వే చేసి వారికి ఏ విధమైన సమస్యలున్నా, సర్టిఫికెట్లు అవసరమైనా వాటన్నిటిని యాప్ లో నమోదు చేసి షెడ్యూలు ప్రకారం మండల టీం పర్యటించినప్పుడు ప్రజలకు అం దిస్తారని తెలిపారు. తహశీల్దారు మాట్లాడుతూ విలేజ్ రెవెన్యూ అధికారులు సుదూర గ్రామా లలో పర్యటించి ప్రతి ఇంటి సమస్యలు తెలు సుకొని వాటి పరిష్కారాలు సిద్ధం చేసుకోవా లన్నారు. చివరగా డివిజనల్ అభివృద్ధి అధికారి మాట్లా డుతూ జగనన్న సురక్షకి సంబంధించి పకడ్బందీ ఏర్పాట్లు చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శులను, సచివాలయ సిబ్బందిని ఆదేశిం చారు. మండల స్థాయి అధికారులు వారికి కేటాయించిన గ్రామ సచివాలయంలో వాలంటీర్లతో, సచివాలయ సిబ్బందితో జగనన్న సురక్షకి సంబంధించి సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటసుబ్బారావు తహశీల్దారు హేమంత్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

పథకాలు అందని వారిలో సైతం సంతృప్తి

గడపగడపలో ఎంపీ ఆదాల

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: పథకాలు అందని వారిలో సైతం ముఖ్యమంత్రి సీఎం జగన్మోహన్ రెడ్డి పట్ల సంతృప్తి వ్యక్తం అవుతోందని నెల్లూరు ఎంపీ, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. 18వ డివిజన్లో కార్పొరేటర్ అశోక్ ఆధ్వర్యంలో గడపగడపకు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో మధ్యతరగతి, ఎగువ మధ్య తరగతి ప్రజలు ఎక్కువగా ఉన్నారని, వారికున్న వసతుల వల్ల పథకాలు అందని వారు సైతం ఈ ప్రాంతాల్లో ఉన్నారని, అయినా వారిలో సంతృప్తి వ్యక్తం అవుతోందని ఆనందం వ్యక్తం చేశారు. తమను ఎంతో అభిమానంతో ఆహ్వానించి, ఆశీర్వదిస్తున్నారని తెలిపారు. సీఎం జగన్ ప్రవేశపెట్టిన అనేక పథకాలు సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు చేరువ కావడమే ఇందుకు కారణమన్నారు. వాలంటీర్లు చక్కగా పనిచేస్తున్నారని, వారిపై ఎక్కడా ఫిర్యాదు లేదన్నారు. ఏ సభకైనా జనం అభిమానంతో వస్తే మంచిదేనని, లోకేష్ యువగళం పాదయాత్రకు సంబంధించి ఒక పాత్రికేయుడు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో విజయ డెయిరీ చైర్మన్ రంగారెడ్డి, డిసిసిబి మాజీ చైర్మన్ ఆనం విజయకుమార్ రెడ్డి, కార్పొరేటర్లు అశోక్, అవినాష్‌సత్తార్, స్వర్ణ వెంకయ్య, కోటేశ్వర్ రెడ్డి, సుబ్బారెడ్డి, హరిబాబు యాదవ్, బట్టేపాటి నరేంద్ర రెడ్డి, మొయిళ్ళ సురేష్ రెడ్డి, పాశం శ్రీనివాసులు, చంద్రమోహన్ రెడ్డి, ఎసు నాయుడు, రాజేష్, హరిబాబు యాదవ్, మైపాడు అల్లా బక్షు, సూరి బాబు జడ్‌పిటిసి మల్లు సుధాకర్ రెడ్డి, ఇరుకల పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం చైర్మన్ ఆర్.ఎస్.ఆర్, వైసీపీ సేవాదళ్ అధ్యక్షుడు మాలెం సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.

మిస్సింగ్ కేసులు జాప్యం చేయొద్దు: ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జిల్లా పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రతి స్టేషన్ లో ఉన్న మిస్సింగ్, లోక్ అదాలత్, ఎర్రచందనం కేసులపై, ఓరల్ ఎంక్వయిరీ పెండింగ్ లపై సమీక్ అధికారులకు ఎస్పీ డాక్టరు కె.తిరు మలేశ్వర రెడ్డి దిశా నిర్దేశం చేసి, సర్కిల్ స్థాయిలో ప్రత్యేక టీము లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మహిళలు, బాలికలు, వృద్ధులు, తప్పిపోయిన కేసులలో వెంటనే ముమ్మర గాలింపు చర్యలు చేపట్టాలన్నారు. అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదన్నా రు. పాత మిస్సింగ్ యుఐ కేసులు, మహిళా మిస్సింగ్ కేసులపై తక్షణమే స్పందించాలన్నారు. ప్రతి మిస్సింగ్ కేసును పలు కోణాలలో ఆలోచించి, కీలక ఆధారంతో ముందుకెళ్లాలన్నారు. మిస్సింగ్ కేసుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగం ఏహెచ్‌టీయు తో సమన్వయం చేసుకోవాలని ఆదేశాలిచ్చారు. ట్రేసింగ్ లో సైబర్, ఐటి కోర్ టీమ్ సిబ్బంది సహకారంతో సిసిటిఎన్ఎస్, ఐసిజెఎస్, ఐటిఎస్ఎస్‌వో మొదలైన సాంకేతికత ఆధారంగా శోధించాలన్నారు. ప్రత్యేక బృందాలను రంగం లోకి దించి సీసీ కెమెరా లలలో దొరికి న ఆధారాలతో అంత ర్రాష్ట్రాలకు పంపి, జల్లెడ పట్టాలన్నారు. తప్పిపోయిన మహిళలు, బాలికలు, వృద్ధుల ఆచూకీని త్వరితగతిన ఛేదించేందుకు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో డ్రైవ్ ద్వారా ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పిల్లలు, మహిళల మిస్సింగ్ కేసు లపై ప్రత్యేక చొరవ తీసుకుని వారి కుటుంబాల్లో తిరిగి ఆనందాన్ని నింపాలని ఆదేశాలిచ్చారు. పిల్లల ప్రవర్తన, నడ వడికను తల్లిదండ్రులు అప్రమత్తంగా గమనిం చాలన్నారు. ప్రజలు దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని, ఆపద సమయాలలో పోలీసు సేవలు వినియోగిచుకోవాలని సూచిం చారు. జిల్లాలో ఎలాంటి అసాంఘీక కార్యకలాపాలు జరుగు తున్నా పోలీసు శాఖకు సమాచారమిచ్చి సహకరించాలని కోరారు. ట్రేసింగ్ లో కీలక పాత్ర పోషించిన వారికి రివార్డులు అందిస్తామని వారం లోపు పురోగతి చూపాలని ఆదేశించారు.

సర్వేపల్లి లో రెవెన్యూ సమస్యలు రెండున్నర నెలల్లో పరిష్కరించాలి: మంత్రి కాకాణి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: సర్వేపల్లి నియోజకవర్గంలో రెవెన్యూకు సంబంధించిన సమస్యలను రాబోయే రెండున్నర నెలలలోగా పరిష్కరించాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి నియోజక వర్గంలోని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని శంకరన్ హాల్లో సర్వేపల్లి నియోజకవర్గంలోని రెవెన్యూ సమస్యలపై కలెక్టర్ ఎం. హరినారాయణన్ ,జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ సమక్షంలో నెల్లూరు ఆర్డీవో, నియోజకవర్గంలోని తహశీల్దార్లు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ల తో శనివారం రెండవ సమీక్ష చేశారు. ఈ సమావేశంలో మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ 15 రోజుల క్రితం మొదటి సమావేశం జరిగిందని, మొదటి సమావేశంలో చర్చించిన కొన్ని అంశాలు పరిష్కారమయ్యాయని, ఇది మంచి పరిణామమన్నారు. మిగిలినవి కూడా కాబోయే 75 రోజులలో పరిష్కరించాలని సూచించారు. భూ సంబంధమైన సమస్యల విషయంలో అధికారులు ఎవరికి వారు మనకెందుకులే అనుకోవడం వల్ల రైతులకు అన్యాయం జరుగుతుందనీ ,అలా కాకుండా ప్రతి అధికారి ప్రజల సమస్యలను తమ సమస్యలుగా భావించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మంత్రి కోరారు . అసైన్డ్ భూముల విషయంలో ఎవరైతే భూమి సాగు చేసుకుంటున్నారో వారికి నిబంధనల ప్రకారం పట్టాలు ఇవ్వాలన్నారు. కొంతమంది వీఆర్వోలు బాధ్యతాయుతంగా వ్యవహరించకపోవడం వల్ల రైతుల సమస్యల పరిష్కారంలో జాప్యం జరుగుతుందన్నారు. ఈనాం భూముల విషయంలో చర్యలు తీసుకోవాలన్నారు .భూసేకరణ పరిహారంలో రైతులు నష్ట పోకుండా సరైన ధర ఇవ్వాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ ప్రో యాక్టివ్ గా సమస్యలపై స్పందించి ఎజెండా తయారు చేయించి చర్చించడం జరిగిందని, సమావేశం ఫల వంతంగా జరిగిందని పేర్కొన్నారు. నేలటూరు పునరావాసానికి సంబంధించి మత్స్యకారులకు తీర ప్రాంతంలోనే స్థలాలు ఇవ్వాలన్నారు. .కలెక్టర్ యం హరినారాయణన్ మాట్లాడుతూ మంత్రి రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలను 100 శాతం పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు .గత 15 రోజుల్లో కొన్ని పరిష్కారమయ్యాయని మిగిలిన వాటిని కూడా త్వరగా పరిష్కా రానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో రైతులు ఇబ్బం దులు పడకుండా భూ సమస్యలను త్వరగా పరిష్కరిం చాలన్నారు. భూ సమస్యలకు సంబంధించిన ప్రతిపాదనలు ఈనెల 27వ తేదీ నాటికి కలెక్టర్ కార్యాలయానికి పంపాలన్నారు. నేలటూరు పునరావాస విషయంలో జాయింట్ కలెక్టర్, ఆర్డీవో కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి రామాయపట్నంలో ఇచ్చిన విధంగా చేయుటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. మండల తహశీల్దార్లకు సమస్యల పరిష్కార విష యం లో అనుమానాలు ఉంటే జాయింట్ కలెక్టర్ ను సంప్రదించి పరిష్కరించుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డిఓ మాలోల, సిపిఓ రాజు పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానోత్సవంలో ఎమ్మెల్సీ

విశాలాంధ్ర - నెల్లూరు సిటీ: నెల్లూరు కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ హరినారాయణన్ ఆధ్వర్యంలో జరిగిన జగనన్న ఆణిముత్యాలు జిల్లా స్థాయి నగదు ప్రోత్సాహక బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాడు నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో వసతులను పూర్తి స్థాయిలో మెరుగు పరిచిమెరుగైన విద్యావిధానానికి బాటలు వేసిందనన్నారు. ఈరోజు ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులు ఏ ప్రైవేటు పాఠశాలలో కూడా లేవని తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడానికి ఎంతో ఆసక్తి చూపుతున్నారన్నారు. సిఎం జగన్ మోహన్ రెడ్డి జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం పేరుతో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న ప్రతిభగల విద్యార్థులకు అవార్డులు అందించి పిల్లల్ని ప్రోత్సహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పిల్లలు ప్రతి ఒక్కరూ బాగా చదువుకోవాలని చదువు మాత్రమే పేదరికం నుంచి దూరంచేసి ఉన్నత స్థాయిలో నిలబెడు తుందన్నారు.

హద్దురాళ్లు తీసి కంచె ధ్వంసం చేశారు..

పోలీసులకు బాధిత రైతు ఫిర్యాదు

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: పొలానికి ఉన్న హద్దు రాళ్లను తొలగించి ముళ్ల కంచెను, రాళ్లను ధ్వంసం చేసి నష్టపరి చారని బాధిత భూ యజమానులు చల్ల సా యి యాదవ్ శనివారం ఏఎస్పేట పోలీసులకు ఫిర్యా దు చేశారు. ఆ మేరకు వారు ఫిర్యాదు ను ఏఎస్ఐ నజీర్‌కు అందించారు. అనంతరం బాధిత రైతు సాయి యాదవ్ విలేకరులతో మాట్లాడుతూ తాము హైదరాబాదులో నివాసం ఉంటు న్నా మని ఏఎస్పేట మండలం గుడిపాడు పంచాయతీ పరిధిలోని సర్వేనెంబర్ 166 లో 11 ఎకరాల 22 సెంట్లు, 618లో 4 ఎకరాల 90 సెంట్లు భూములను కొనుగోలు చేసి తమ తల్లి చల్లా రత్నమ్మ పేరుతో రిజిస్టర్ సైతం చేయించు కున్నామన్నారు. పొలానికి హద్దురాళ్లు ఏర్పాటు చేసుకొని ముళ్ల కంచె,రాళ్లు వేశామని తెలిపారు. కాపలా దారుగా కప్పల చిన అంకయ్య అనే వ్యక్తిని సైతం నియ మించామన్నారు. అయితే గుడిపాడుకు చెందిన దేవరాల చిన పెంచలయ్య, దేవరాల పెద్ద పెంచలయ్య తముపై కక్ష కట్టి పొలం హద్దు రాళ్లు తొలగించి, ముళ్ల కంచె, రాళ్లు ధ్వంసం చేశారని, దీంతో నష్టపోయామని వా పోయారు. ఆ మేరకు కాప లాదారు ఫోన్ చేసి జరిగిన విష యాన్ని తెలిపారన్నారు. దీంతో తాము వచ్చి పొలంలోకి వెళ్లి చూడగా హద్దురాళ్లు తొలగించి కంచె ధ్వంసం చేశారని ఆ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశామని సాయి యాదవ్ తెలిపారు. తమకు న్యాయం చేయాలని కోరామన్నారు.

19న సమీక్షా సమావేశం: ఎంఆర్‌పీఎస్

విశాలాంధ్ర-రాపూరు: సైదాపు రం పట్టణంలో ఈ నెల 19వ తేదీ సోమవారం సాయం త్రం నాలుగు గంటలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్క ర్, బాబు, జగ్జీవన్ రామ్ విగ్రహాల వద్ద ఎంఆర్ పీఎస్, ఎంఎస్ పిఎం, ఈఎఫ్ఎం ఎస్ ఎఫ్ వికలాంగుల సమీక్ష సమావేశాన్ని జరుగుతుందని రాపూరు స్థానికులు ఎంఆర్‌పిఎ స్ సీనియర్ నేత, మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా నియా మకులు గోవిందు రంగయ్య మాదిగ తెలి పారు. ఈ సందర్భంగా రంగయ్య రాపూరు పట్ట ణంలో విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ 19వ తేదీ సోమవారం సైదాపురంలో జరిగే సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథి గా ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మహాజన్ సోషలిస్ట్ పార్టీ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరవు తారన్నారు. వెంకటగిరి నియోజక వర్గంలోని మాదిగలు, మాదిగ ఉపకులాలు, వికలాంగులు అధిక సంఖ్య లో హాజరై సభను విజయవంతం చేయాల ని ఎంఆర్‌పీ ఎస్ సీనియర్ నేత, మహాజన సోషలిస్ట్ జిల్లా నాయ కులు గోవిందరంగ య్య మాదిగ తెలిపారు.

విద్యుత్ చార్జీలు తగ్గించి, కరెంటు కోతలు నివారించాలి

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: ప్రజలపై రాష్ట్ర ప్రభుత్వం ట్రూ చార్జీల పేరుతో విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల పై అధిక భారం మోపుతున్నారని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబ అన్నారు. ఇప్పటికే అనేక సార్లు ప్రజలకు తెలియకుండా కరెంటు చార్జీలు పెంచారని అదే విధంగా సమయపాలన లేకుండా కరెంటు కోతలు చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తమది పేదల ప్రభుత్వం అని చెబుతూ పేదలపై ఇలా కరెంటు బారాలను మోపుతూ ప్రజల నడ్డి విరిచే విధంగా వ్యవహరిస్తున్నారని దీన్ని కమ్యూనిస్టు పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని భవిష్యత్తులో ప్రతిపక్షాలు కలుపుకొని ప్రజా ఉద్యమాన్ని నిర్మించడానికి సమాయత్తమవుతున్నామన్నారు. రైతులకు స్మార్ట్ మీటర్ల పేరుతో రైతులపై విద్యుత్ భారాన్ని మోపటానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ప్రభుత్వం ఇటువంటి దుశ్చర్యలను మానుకోవాలని ఆయన హెచ్చరించారు. ఈనెల 18న విజయవాడలో విద్యుత్ చార్జీలు పెంపునకు నిరసిస్తూ ప్రతిపక్షాల ఆధ్వర్యంలో సదస్సు జరుగుతుందని ఈ సదస్సు లో భవిష్యత్ కార్యక్రమంలో ప్రకటిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు కే మురళి, ఆనంద్ మోహన్, సీపీఐ కార్యవర్గ సభ్యులు ఎస్కే హుస్సేన్ పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి: ఆర్‌డివో

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: ప్రభుత్వం రైతుల సమస్యల పరిష్కా రం కోసం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆత్మకూర్ రెవెన్యూ డివిజనల్ అధికారి కరుణ కుమారి రైతులకు సూచించారు. ఏఎస్ పేట మండలం రాజవోలు సచివాలయం ఆవరణలో శనివారం రెవెన్యూ సదస్సు జరిగింది. తహశీల్దార్ ఏవి రమణా రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఆర్డీవో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆమె రైతుల నుంచి అర్జీలు స్వీక రించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు లకు సంబంధించిన చుక్కల భూముల సమస్యలు తోపాటు, వారసత్వ భూములు, అగ్రిమెంట్ ద్వారా సంక్రమించిన భూములకు రైతులు పూర్తి వివరాలతో అందజేస్తే పరిశీలించి న్యాయం చేస్తామన్నారు. ఈ రెవెన్యూ సదస్సులో రైతులు పొలాలకు సంబంధించిన నాలుగు ,పెన్షన్ కోసం నాలుగు ,ఇంటి స్థలాల కోసం ఐదు అర్జీలను అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నరసయ్య, పొను గోడు సర్పంచ్ పద్మయ్య నాయుడు, వీఆర్వో చిన్నమ్మ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ రామాంజనేయులు ఇంజనీరింగ్ అసిస్టెంట్ సౌమ్య, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ విజయమ్మ, రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సచివాలయాలను తనిఖీ చేసిన కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: నగర పాలక సంస్థ పరిధిలోని స్థానిక 5/1, 5/2, 6/1, 6/2 స్టోన్ హౌస్ పేట పప్పుల వీధి వార్డు సచివాలయాలను కమిషనర్ వికాస్ మర్మత్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భం గా సచివాలయాలలోని ఇన్స్‌ఫెక్షన్ రిజిష్టరు, నోటీసు బోర్డు, హాజరు రిజిసరు, స్పందన రిజిష్టరులతో పాటు వివిధ సంక్షేమ పథకాల రికార్డులను పరిశీలించారు. పెండింగులో ఉన్న సేవలను గడువులోపు పూర్తి చేయాలని, సాంకేతిక అంశాలపై కార్యాలయం నుంచి నేరుగా సూచనలు పొందాలని సచివాలయాల కార్య దర్శులకు కమిషనర్ సూచించారు. ఎస్.డి.జి. సర్వే, భూహక్కు సర్వే, ఎ.పి. సేవా పోర్టల్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, సూచించిన యాక్షన్ ప్లాన్ ను అమలు చేయాలని తెలిపారు. స్పందన, జగనన్నకు చెబుదాం ఫిర్యాదులు, నాడు - నేడు పనుల పురోగతి, ఆస్థి పన్ను, యూజర్ చార్జీల వసూళ్ళను సచివాలయ కార్యదర్శులు వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలకు అందించే సేవల్లో నిబద్ధత పాటించాలని, తమకు నిర్దేశించిన పన్నుల వసూళ్ల లక్ష్యాలను గడువులోపల అందుకోవాలని సూచించారు. జగనన్న కాలనీ లే అవుట్ల నిర్మాణం పనులను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని అమెనిటీస్ కార్యదర్శులను కమిషనర్ ఆదేశించారు. అనంతరం స్థానిక పప్పుల వీధి మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ వీధిలో స్పందన ఫిర్యాదును అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు. వీధిలో రాకపోకలకు అడ్డుగా నిలుపుతున్న పార్సిల్ లారీలు వలన ఇతర వాణిజ్య వ్యాపారులకు మరియూ స్థానికులకు కలుగుతున్న అసౌకర్యాన్ని కమిషనర్ ప్రత్యక్షంగా గమనించారు. భారీ స్థాయిలో సరుకుల ఎగుమతి దిగుమతులు జరుపుకునేందుకు ఇతర ప్రాంతాల్లో గోదాములను ఏర్పాటు చేసుకోవాలని, అడ్డంకులను 3 రోజుల్లోగా పూర్తి స్థాయిలో తొలగించి ప్రజలకు ఏటువంటివ ఇ బ్బందులు తలెత్తకుండా జరుపుకోవాలని నిర్వాహకులను కమిషనర్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు, సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు .

టిడ్కో గృహ లబ్దిదారులకు అవగాహన కల్పించాలి: కమిషనర్

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్: అర్హులైన టిడ్కో గృహ లబ్ధిదారులకు అవగాహన కల్పించి, రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ అధికారులకు సూచించారు. ప్రతీ శనివారం నిర్వహించే 'హౌసింగ్ డే' లో భాగంగా స్థానిక వెంకటేశ్వర పురం టిడ్కో గృహ సముదాయాల ప్రాంగణంలో జరిగిన లబ్ధిదారుల అవగా హన సదస్సులో అధికారులతో కలిసి కమిషనర్ పాల్గొన్నా రు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రిజిస్ట్రేషన్, మార్టగేజ్ పూర్తయిన గృహాలను వెంటనే లబ్ధిదారులకు అందజేయాలని సూచించారు. స్థానిక గృహ సముదాయాలలోని ఒక బ్లాకుకు సంభందించి ఇప్పటివరకు 706 మంది లబ్ధిదారులకు గృహ రుణాలు మంజూరు అయ్యాయని, 365,430 చదరపు అడు గుల వైశాల్యం గల గృహాలకు వారంతా దరఖాస్తులు చేసు కున్నారని తెలిపారు. అందులో 454 మంది లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసి గృహాలను అందజేసామని, 136 మందికి మార్టగేజ్ డీడ్ పెండింగులో ఉందని వివరించారు. 62 మంది లబ్ధిదారులు గృహాల స్వాధీనం ప్రక్రియకు స్పందించని కారణంగా వారి దరఖాస్తులు పెండింగులో ఉన్నాయని, 69 మంది లబ్ధిదారులు వారి తరపున చెల్లించాల్సిన సాధారణ మొత్తాన్ని కూడా ఇప్పటివరకు చెల్లించని కారణంగా వారి దరఖాస్తులు కూడా పెండింగులో ఉన్నాయని కమిషనర్ తెలిపారు. దరఖాస్తులు పెండింగులో ఉన్న లబ్ధిదారులకు అవగాహన కల్పించి, గృహాల స్వాధీనం పొందేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. విద్యుత్తు, వీధి దీపాలు, సి.సి కెమెరాలు, మంచినీరు, డ్రైన్లు, రోడ్డు మార్గాలు వంటి మౌలిక సదుపాయాలను కల్పించి లబ్ధిదారులకు గృహాలను కేటాయించనున్నామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడ్కో ఈ.ఈ ఉమా శంకర శాస్త్రి, హౌసింగ్ కార్పొరేషన్ ఈ.ఈ, డి.ఈ, ఏ.ఈలు, మెప్మా విభాగం అధికారులు, నగర పాలక సంస్థ అధికారులు, సచివాలయం వెల్ఫేర్, అమెనిటీస్ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు తనిఖీ

విశాలాంధ్ర- చిట్రగుంట: బోగోలు మండలం ఉమా మహేశ్వ రపురంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను జిల్లా శిక్షణ డిప్యూటీ కలెక్టర్ ఏ మహేష్ తనిఖీ చేశారు. గ్రామంలో జరుగుతున్న పశువుల తాగు నీటికి తవ్వుతున్న నీటి నిల్వ గుంటలు వ్యవసాయ కాలువల మరమ్మతులు, కేంద్ర ప్రభుత్వం నిర్దేశిం చిన ఎన్ఎం ఎంఎస్ విధానం పథకం అమలు లో కొత్తగా వచ్చిన మార్పులు, కూలీలకు గిట్టుబాటు కూలి, పలు అంశాలను కూలాంకుశంగా అడిగి తెలుసు కున్నారు. అనంతరం ఉపాధి హామీ కార్యాలయాన్ని తనిఖీ చేసి పలు రికార్డులు తనిఖీ చేయడంతో పాటు కొలతల నమోదు, మస్టర్ల నమోదును పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఏపీవో శ్రీనివాసులు, ఇంజనీరింగ్ సహాయకుడు రవి, సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

సజ్జలకు పుట్టినరోజు శుభాకాంక్షలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: విజయవాడలో ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డిని ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి కలిసి పుష్పగుచ్ఛం అందజేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సజ్జల రామకృష్ణారెడ్డి తో ఉపాధ్యాయుల సమస్యలపై వారు చర్చించారు. ప్రభుత్వానికి అండగా ఉంటూ ఉపాధ్యాయులు, ఉద్యోగుల సంక్షేమానికి సజ్జల రామకృష్ణారెడ్డి అందిస్తున్న సేవల ను వారు కొనియాడారు.

ఆంగ్లభాషా సామర్థ్యమే లక్ష్యం

విశాలాంధ్ర - నెల్లూరు: బడుగు, బలహీన, అట్టడుగు వర్గాల పిల్లల్లో ఆంగ్లభాషా సా మ ర్థ్యమే లక్ష్యం గా ఆంగ్ల పుస్త కా లు బుచ్చిరెడ్డి పాలెంకి చెందిన ముంగర వనజమ్మ బుచ్చి రెడ్డిపాలెం నగర పంచాయ తీలోని రామచంద్రాపురం ప్రాథమికోన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి సాంకేతిక యుగం లో పేద పిల్లలు కూడా అందరితో సమానంగా ఆత్మ విశ్వాసాన్ని అంది పుచ్చుకొని, ఆంగ్ల కమ్యూ నికేషన్ నైపుణ్యాలు పెంపొందించుకోవాలనే ఉద్దేశం తో వారి స్థాయికి అనుగుణంగా పుస్తకాలు అందించాన్నారు. విద్యార్థు లు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చింతంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఆర్‌టిసి విశ్రాంత ఉద్యోగి రమేష్ రెడ్డి, జిల్లా రిసోర్స్ గ్రూప్ సభ్యులు గండికోట సుధీర్ కుమార్, ఉపాధ్యాయులు నిర్మల, బ్రహ్మారెడ్డి, వేణు, ముస్వర్ అహ్మద్, విజయకుమారి, విద్యార్థులు పాల్గొ న్నారు.

ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులకు శిక్షణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యూత్ డెవలప్‌మెంట్ వారి సహకారం తో విద్యా ర్థులలో నైపుణ్యాభివృద్ధి పెంపొందించటం పై ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులకు మూడు రోజుల శిక్షణా తరగతులు ఘనంగా నిర్వహించారు. మొదటి రోజు ప్రొఫెసర్ డేవిడ్ పాల్ ఆన్‌లైన్ ద్వారా స్కిల్ డెవలప్‌మెంట్‌కు సంబంధించిన అంశాలు తెలిపారు. రెండు , మూడు రోజుల్లో ట్రైనింగ్ ఆఫీసర్ డాక్టర్ ఆరోగ్యరాజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డిపార్టుమెంట్ ఆఫ్ సోషల్ వర్క్ , తిరు పుత్తూరు, తమిళనాడు వారు కమ్యూనికేషన్ స్కిల్స్, టైమ్ మేనేజ్మెంట్ , షార్ట్, లాంగ్ టరమ్ గోల్స్ వంటి అంశాలను యాక్టివిటీస్ రూపం లో తెలి పారు. ఈ కార్యక్రమానికి డాక్టరు ఉదయ్ శంకర్ అల్లం కార్య నిర్వాహకుడిగా వ్యవహరించగా మూడు రోజుల శిక్షణలో జిల్లాలోని వివిధ కళా శాలల నుంచి ముప్పై ఆరు మంది ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమానికి రిజిస్ట్రార్ ఆచార్య పి రామచంద్రా రెడ్డి, విఎస్‌యు కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి విజయ ఆనంద కుమార్ బాబుముఖ్య అతిథులుగా విచ్చేసి పాల్గొన్న వారికి సర్టిఫికేట్ ప్రధానం చేశారు. రిజిస్ట్రా ర్ డా. పి రామచంద్రా రెడ్డి ఈ అంశాలను ఎన్ఎస్ఎస్ వాలంటీర్లలో, విద్యార్థు లలో పెంపాం దించే విధంగా వివిధ కళాశాల నుంచి విచ్చేసిన ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ ఒక ప్రణాళిక రూపాం దించుకోవాలని కోరారు. ఈ శిక్షణా కార్యమమం నిర్వహించడం లో సేకరించి ప్రోత్సాహాన్ని ఇచ్చిన ఆచార్య యం సుందరవల్లికి, ఆచార్య వాసంతి రాజేంద్రన్ ఇతరులకు నిర్వాహకుడు డా. ఉదయ్ శంకర్ అల్లం ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

పెంచలకోనలో శ్రీవార్ల కళ్యాణోత్సవం ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండ లం లోని పెంచలకోన పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి 2023 వార్షిక బ్రహ్మోత్సవాల అనంతరం ఆరవ శనివారం సందర్భం గా భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయగా శ్రీవార్లకు ఉద యం 4గంటలకు అభిషేకం, 10.30 గంట లకు కళ్యాణోత్సవం, సా యంత్రం 5.30 గంటలకు చెంచు లక్ష్మీ, ఆదిలక్ష్మి సమేత నరసింహ స్వామి వారి కి తిరుచ్చి పల్లకి సేవ ప్రధాన అర్చకులు, వేదపండితుల మంత్రో చ్చా రణలతో మంగళ వాయి ద్య, గిరిజనుల వాయిద్య నడుమ సహస్ర దీపాలంకరణ సేవ (ఊం జల్ సేవ) వైభవంగా నిర్వ హిం చారు. ఆలయ పాలకవర్గం చైర్మన్ చెన్ను తిరుపాల్ రెడ్డి, ఆలయ అసిస్టెం ట్ కమిషనర్, కార్యనిర్వహణ అధికారి కె.జనార్ధన రెడ్డి పర్యవేక్షణలో భక్తుల ఎలాంటి లోటుపాట్లు లేకుండా క్యూలైన్ల ఏర్పాట్లు, మంచినీరు సరఫరా, అన్నదానం మొదలగు కార్యక్రమాలు నిర్వహించారు.

బాలిక వసతి గృహంకు తాగునీటి ఆర్ఓ సిస్టం వితరణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: స్వచ్ఛందంగా ముందుకు వచ్చి నెల్లూరు నగరంలోని పొదలకూరు రోడ్డులో గల విభిన్న ప్రతిభావంతుల బాలిక వసతి గృహంనకు తాగునీటి ఆర్.ఓ సిస్టంను డొనేట్ చేయడం పట్ల కలెక్టర్ యం. హరినారాయణన్, మోడరన్ స్కూల్ కరస్పాం డెంటు వాకాటి విజయకుమార్ రెడ్డి ని అభినందించారు. నెల్లూరు నగరంలోని మోడరన్ స్కూల్ కరస్పాండెంటు వాకాటి విజయ కుమార్ రెడ్డి, తన తల్లిదండ్రులు వాకాటి పెంచా లరెడ్డి, వాకాటి రాధమ్మ ల జ్ఞాపకార్థం 70 వేల రూపాయల విలువ గల తాగునీటి ఆర్.ఓ సిస్టంను, స్టీల్ వాటర్ బాటిల్స్, స్టీల్ ప్లేట్స్, స్టీల్ గ్లాసులను నెల్లూరు నగరంలోని విభిన్న ప్రతిభా వంతుల బాలిక వసతి గృహంనకు డొనే ట్ చేయగా, శనివారం సాయంత్రం కలెక్టర్ యం. హరినారాయణన్ ఆర్.ఓ సిస్టం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్, వాకాటి విజయ కుమార్ రెడ్డి ని అభినందించారు. స్టీల్ వాటర్ బాటిల్స్, స్టీల్ ప్లేట్స్, స్టీల్ గ్లాసులను వసతి గృహంలో గల విద్యార్థులకు వాకాటి విజయకుమార్ రెడ్డి అందచేశారు. ఈ వసతి గృహంలో 3వ తరగతి నుండి డిగ్రీ వరకు చదువుకునే 20 మంది విభిన్న ప్రతిభావంతుల బాలికలకు వసతి కల్పిస్తు న్నా రని వసతి గృహం వార్డెన్ కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతి భావంతుల శాఖ సహాయ సంచాలకులు అక్బర్ అలీ,రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పెంచల రెడ్డి, వసతి గృహం వార్డెన్ కస్తూరి పాల్గొన్నారు.

వేముల రజినీకి డాక్టరేట్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: విక్రమ సింహ పురి విశ్వ విద్యాలయంలో పరిశో ధన చేసిన వేముల రజినీకి యూని వర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. బయో టెక్నాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సి. కిరణ్మయి పర్యవేక్షణలో "ఇన్విట్రో కన్సర్వేషన్ అండ్ ఫార్మకోలాజికల్ స్క్రీనింగ్ ఆఫ్ కారలుమ ప్రొకంబెన్స్, ఎన్ ఎండేంజర్డ్ అండ్ ఎండమిక్ ప్లాంట్ స్పీసీస్ ఆఫ్ సదరన్ ఇండియా' అనే అంశంపై వేముల రజిని పరిశోధన చేసి సిద్ధాంత గ్రంథాన్ని యూని వర్సిటీకి సమర్పించారు. వివిధ విశ్వవి ద్యాలయాలకు చెందిన ముగ్గురు అధ్యాపకులు పిహెచ్‌డి ప్రదానం చేయవచ్చని సిఫార్సు చేయడంతో యూనివర్సిటీ ఆమెకు డాక్టరేట్ ఆఫ్ ఫిలాసఫీ ప్రదానం చేసింది.

యానాది సామాజికవర్గం ప్రతినిధులతో లోకేష్ ముఖాముఖి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: యువగళం పాదయాత్రలో భాగంగా టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ శనివారం యాది సామాజిక వర్గం ప్రతినిధులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా యానాది సామాజిక వర్గం ప్రతినిధులు మాట్లాడుతూ జగన్ పాలనలో ఎస్టీ కార్పొరేషన్ ద్వారా ఒక్క రూపాయి రుణం ఇవ్వలేదని, యానాదుల గ్రామాల్లో కనీసం రోడ్లు, తాగునీరు సౌకర్యం కూడా లేదు. కరెంట్ సౌకర్యం లేక ఇబ్బంది పడుతు న్నామన్నారు. కమ్యూనిటీ భవనాలు, శ్మశానాలు లేక ఇబ్బంది పడుతు న్నామని, 45 ఏళ్లకే పెన్షన్ ఇస్తానని జగన్ ఎస్టీ మహిళల్ని మోసం చేసాడని ఆవేదన వ్యక్తం చేశారు. యానాది యువతకి ఉద్యోగాలు రావడం లేదని, జగన్ ప్రభుత్వం వచ్చిన వెంటనే గత ప్రభుత్వాలు ఇచ్చిన భూములను స్వాధీనం చేసుకున్నారన్నారు. గెలిస్తే బోర్లు వేసి సాగు కి నీరు అందిస్తామని జగన్ మోసం చేసాడన్నారు. యానాది సామాజిక వర్గం ప్రతి నిధులతో లోకేష్ మాట్లాడుతూ యానాదులు కూడా జగన్ బాధితులే అని, ఒక్క ఛాన్స్ అన్న జగన్ అందరినీ ముంచేసాడన్నారు. యానాదులు కష్ట జీవులని, కష్టాన్ని నమ్ముకున్నారు. మత్స్యకారులుగా, కూలీలుగా కౌలురైతులుగా జీవనం సాగిస్తున్నా పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు తండాలను అభివృద్ధి చేశామన్నారు. తండాల్లో మౌలిక వసతులు, రోడ్లు, తాగునీరు సౌకర్యం కల్పించామన్నారు. ఐటిడిఏ లు ఏర్పాటు చేసిన ఘనత టిడిపిది అని, 500 జనాభా ఉన్న తండాలను పంచాయతీలుగా గుర్తించింది టిడిపియే అన్నారు. ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామన్నారు. ఎస్టీలకు వ్యవసాయ భూములు కేటాయించామని, పక్కా ఇళ్లు నిర్మించి ఇచ్చామని, టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే యానాదులకు పక్కా ఇళ్లు కట్టిస్తామని, దామాషా ప్రకారం కమ్యూనిటీ భవనాలు, శ్మశానాలు ఏర్పాటు చేస్తామన్నారు. యానాదుల కాలనీల్లో సిసి రోడ్లు మంజూరు చేస్తామని, ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తామన్నారు. కరెంట్ లేని తండా , గూడెం లకు కరెంట్ సౌకర్యం కల్పిస్తామన్నారు. 45 ఏళ్ల బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు పెన్షన్ ఇస్తానని జగన్ మోసం చేసాడన్నారు. మహిళల్ని ఆదుకోవడం కోసం మహాశక్తి పథకాన్ని ప్రకటించామని, 18 ఏళ్లు నిండిన మహిళలకు ప్రతి నెలా రూ.1500 ఇస్తామని, 5 ఏళ్లలో రూ.90 వేలు, ప్రతి ఏడాది మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, ఆర్టీసి బస్సు ప్రయాణం ఉచితం, ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం, ఇద్దరు పిల్లలు ఉంటే రూ.30 వేలు ఇస్తామ న్నారు. టిడిపి పాల నలో 6 లక్షల ఉద్యోగాలు వచ్చాయని వైసిపి ప్రభుత్వం మండలి సాక్షిగా అధికారికంగా ప్రకటించిం దన్నారు. యానాది యువతకి ఉద్యోగాలు , ఉపాధి కల్పించే బాధ్యత తమదన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని, నిరుద్యోగ యువతకు రూ.3 వేల ఆర్థిక సాయం అందిస్తామన్నారు. జగన్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎస్టీలకి వచ్చే అనేక సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిందని, నిధులు, విధులు లేని కార్పొరేషన్ ఏర్పాటు చేసిందన్నారు. జగన్ ప్రభుత్వం ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టించింది.జిఓ.217 తీసుకొచ్చి మత్స్యకారులుగా జీవిస్తున్న యానాదులను జగన్ పొట్ట కొట్టాడన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ చెత్త జీఓ ని రద్దు చేసి చెరువుల్లో చేపలు పట్టుకోవడానికి యానాదులకు అవకాశం కల్పిస్తామన్నారు.

నెల్లూరుకు నాలుగేళ్లలో ఎన్నో తెచ్చా: ఎంపీ ఆదాల



విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు ఎంపీగా నాలుగేళ్లలో జిల్లాకు ఎన్నో నిధులు తీసుకొచ్చానని నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. 28వ డివిజన్లోని శాంతినగర్ ఒకటో వీధిలో సిమెంట్ రోడ్డు కు శనివారం ఆయన శంకుస్థాపన చేశా రు. ఈ సందర్భంగా ఆ డివిజన్ ఇంచార్జ్ మదన్మోహన్ రెడ్డి ఎంపీగా నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదాలచే కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా ఆదాల మాట్లాడుతూ నాలుగేళ్లలో రాష్ట్రానికి సంబంధిం చినవే కాకుండా ముఖ్యంగా నెల్లూరు జిల్లాకు అనేక కార్యక్రమాలు తెచ్చానని తెలిపారు. మినీ బైపాస్ లో ఫ్లైఓవర్, బైపాస్ లో మూడు ఫ్లైఓవర్లు మంజూరు చేయించానన్నారు. నెల్లూరు రైల్వే స్టేషన్ కు 100 కోట్ల రూపాయల నిధులను తీసుకొచ్చానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి సాధార ణంగా వచ్చే నిధులు కాకుండా అనేక శాఖల నుంచి అదనంగా నిధులు మంజూరు చేయిం చానని తెలిపారు. రూరల్ కోసం రూ. 20 కోట్ల నిధులు ఎంపీగా ఉన్న తనను సీఎం జగన్ మోహన్ రెడ్డి రూరల్ నియోజక వర్గానికి ఇన్‌చార్జిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నియోజకవర్గ అభివృద్ధి కోసం 20 కోట్ల రూపాయలను అడిగిన వెంటనే సీఎం మంజూరు చేశారని చెప్పారు. ఈ నాలుగేళ్లలో ఒక సంక్షేమ కార్యక్రమం తప్పి పోకుండా అమలు పరిచారని ప్రశంసిం చారు. సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థ ద్వారా పేదలకు నేరుగా మేలు చేశారని కొనియా డారు. రూరల్ నియోజక వర్గంలో లేఅవుట్ల ద్వారా కొత్త ప్రదేశాలు కలిశాయని, వాటిలో సౌకర్యాలు లేవని అన్నారు. అందువల్ల ఎక్కడెక్కడ రోడ్లు తదితర సౌకర్యాలు అవసరమో వాటిని పూర్తి చేస్తామన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో రౌడీయిజం లేకుండా చేస్తానని ఇంచార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. స్థానికులు ఎవరు రౌడీయిజాన్ని సహించరని అభిప్రాయపడ్డారు. రూరల్ లో ఎక్కడ చిన్న అవాంఛనీయ సంఘటన జరిగినా తన దృష్టికి తేవాలని కోరారు. నెల్లూరు ఎంపీగా ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రతినిత్యం పార్లమెంట్లో తన గళాన్ని వినిపించారని డిసిసిబి మాజీ చైర్మన్ ఆనం విజయకుమార్ రెడ్డి ప్రశంసించారు. పలు అంశాలపై ఎంతో మంది మంత్రులపై తన ప్రశ్నలను సంధించారని కొనియాడారు. తద్వారా ఎంపిగా తన పదవికి న్యాయం చేశారని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విజయ డైరీ చైర్మన్ రంగారెడ్డి, డివిజన్ ఇంచార్జ్ మదన్ మోహన్ రెడ్డి, కార్పొరేటర్లు అవినాష్, సత్తార్ వైసీపీ నేతలు స్వర్ణ వెంకయ్య, కోటేశ్వర్ రెడ్డి, నవీన్ కుమార్‌రెడ్డి, రియాజ్, రాజేష్, హరిబాబు యాదవ్, నరసింహులు గౌడ్, సూరి బాబు పాల్గొన్నారు.